


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 28- 01 - 2025

# శింగనమల నియోజకవర్గం కేంద్రానికి రోడ్డు ఏర్పాటు చేయాలని వినూత్న నిరసన

శింగనమల, జనవరి 27 (అనంతప్రభ)
సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు డి.చిన్నప్పయాదవ్,
టిడిపి సీనియర్ నాయకులు వేంకటేష్ మాట్లాడుతూ,

అనంతపురం జిల్లా కేంద్రం నుండి అమరావతి వరకు పోయే సిక్స్ వే544 %ఙ% రహదారి మరొకమ్మ నుండి సింగనమల నియోజవర్గ కేంద్రానికి వచ్చే రహదారి హైవే గత పాలకులవలనహైవే అధికారుల నిర్లక్ష్యం వలన మూసుకుపోయింది కావున తక్షణమే సింగనమల కేంద్రానికి రహదారిని ఏర్పాటు చేయాలి శివపురం గ్రామానికి వేసిన బస్ స్టాప్ సౌకర్యం సింగనమల కేంద్రానికి ఎందుకు రహదారి చూపించలేదు అధికారులు గతపాలకులుసమాధానం చెప్పాలి ఆ గ్రామానికి ఉన్న ప్రాధాన్యత సింగనమల నియోజకవర్గం లేదా ఒకసారి పాలకులు ప్రభుత్వ అధికారులు ఆలోచన చేయాలి ఈ రహదారి అంశం పైన గత రెండు నెలల క్రితం యువకులు సింగనమల గ్రామస్తులతో కలిసి 544 %ఙ%హైవే రహదారి నుండి మాకు సురక్షతిమైన రోడ్డును ఎర్పాటు చేయాలని నిరసన చేస్తుండగా హైవే అధికారులతో రెవెన్యూ అధికారులు మాట్లాడగా అక్కడినుంచి రోడ్డు ఏర్పాటుచేసిడిజిటలైజేషన్ బోర్డు కూడా ఏర్పాటు చేస్తాం అని హమిఇవ్వడం జరిగింది కానీ ఇంతవరకు డిస్టలేట్కజషన్ బోర్డు ఏర్పాటు చేయలేదు మరియు జనవరి నెల6 తారీకు సింగనమల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్.గ్రీవెన్స్ నందు సింగనమల గ్రామస్తులు ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లగా హైవే అధికారులతో మాట్లాడి ఖచ్చితంగా రోడ్డు ఏర్పాటు చేసా-మని చెప్పడం జరిగింది కానీ హైవే అధికారులు మాత్రం అధికారులు మాట కూడా వినినట్లు లేదు ఇప్పటికైనా సింగనమల ఎమ్మెల్యే గౌరవబండారు శ్రావణి శ్రీ, గౌరవ



కలెక్టర్ వినోద్ కుమార్ స్పందించి అనంతపురం నుంచి సింగనమల కేంద్రానికి వచ్చే రహదారి నందు బస్ స్టాప్ ఏర్పాటు చేసి గతంలో మాదిరి తాడపత్రి.అనంతపురం తిరిగే ఆర్టీసీ బస్సులను పాత రోడ్డు నుంచి తిరిగేటట్టు ఆదేశాలు ఇవ్వాలి రోడ్డును కూడాశింగనమల కేంద్రానికి ఏర్పాటు చేయాలి హైవే పక్కన సింగనమల కేంద్రానికి అడ్డుగా ఉన్న గుట్టను చదును చేసి అక్కడ పార్కు సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని కోరడమైనది.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మధు యాదవ్ ,చేనేత మధు, బయన్న, రామాంజనేయులు, వీర నాగప్ప, టిడిపి నాయకులు ఏర్రి స్వామి, శంకర ,జడేజా, మసూదుమరియు చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులలో జరుగుతున్న అవకతవకలు బయట పడేనా



శింగనమల, జనవరి 27 (అనంతప్రభ)
శింగనమల మండలంలో ఉపాధి హామీ పనులలో జరుగుతున్న అవకతవకలు బయట పడకుండా అడ్డుకుంటున్నది ఎవరనేది అర్థంకాని పరిస్థితి.దశాబ్దాల కాలం నుంచి ఉపాధిహామీ పనులలో జరుగుతున్న అవినీతిని సామాజిక తనిఖీ బృందాలు కూడా బయటపెట్టడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.గతంలో లక్షలాది రూపాయల అవినీతి జరిగినట్లు సోషల్ మీడియా మీడియాలలో వచ్చిన అధికారులు స్పందించక పోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.అవినీతి పై అధికారులు స్పందించి ఎందుకు వెలికితీయడం లేదనేది అర్థం కాని పరిస్థితి. ఉపాధిహామి పనులకు వెళ్ళలేని వారి పేర్లు అసలు పనులకు వెళ్ళని వారి పేర్లు చాలా మంది ప్రభుత్వ అవుట్ సోర్స్ కాంట్రాక్ట్ ఉద్యోగుల పేర్లు కూడా నమోదు చేసుకుని మీకింతా మాకింతా అనే కోణంలో ఎకంగా ప్రభుత్వంనే మోసం చేస్తున్న మోసం చేసే వారికే ఉపాధిహామి అధికారులు వత్తాసు పలుకు తున్నారనే ఆరోపణలు దావనంలా విన్పిస్తున్నాయి. అవినీతిని బయట పెట్టాల్సిన సామాజిక తనీఖీ బృందాలు కూడా వారి దారిలో వారు వెలుతూ ఎమీ చేయకుండానే లక్షలలో అవినీతి జరిగి వుంటే వందలలో అవినీతి జరిగినట్లు రిపోర్ట్ తయారు చేసి చేతులు దులుపుకుంటున్నారనే రోపణలు వస్తున్నాయి.ఉపాధిహామి పేరుతో అడవులలోనూ అణువుగాని చోటను ఉపాధి హామీలు చేపట్టారు. అయితే జెసిబిలితో కూడా పనులు చేసి ఉపాధి కూలీలు తీసినట్లు కూడా మస్టర్ నమోదు చేసుకొని బిల్లులు చేసుకుంటున్నారు. అయితే సంబంధించిన అధికారులు వారి ముడుపులు వారికి అందితే చాలు ఎవరు ఎట్లపోతే మాకేమి అన్న చందనంలా తయారయ్యారని మండల వ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి.ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం అవినీతిని అరికట్టి నిజమైన వారికి న్యాయం చేయాలని మండల వ్యాప్తంగా వున్న ఉపాధిహామి కూలీలు కోరుతున్నారు.ఉపాధిహామి పనికి వచ్చే వారి కంటే పనికిరాని వారి పేర్లు ఎక్కువ మస్టర్లో నమోదు చేస్తుడటంతో చేసిన కష్టానికి కూడా తమకు కూలి సరిగా పడటం లేదని పలువురు ఉపాధి కూలీలు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పదో తరగతి విద్యార్థులకు నర్రా విద్యా సామాగ్రి పంపిణీ.
### -మండల టాపర్ కు రూ 10,116/లు - స్కూల్ టాపర్ కు రూ 5,116/లు.

ఉరవకొండ , జనవరి 27 (అనంతప్రభ)
పదవ తరగతిలో అధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు మొదటి ద్వితీయ బహుమతులు ప్రకటిస్తున్నట్లు రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ అధినేత నర్రా కేశన్న పేర్కొన్నారు. మండల పరిధిలోని మోపిడి ఆమిద్యాలగ్రామాల్లో పదవ తరగతి చదివే విద్యార్థులకు సోమవారం మరలా కేశన్న క్యాస్షన్ బ్యాంకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో మండల టాపర్ గా అధిక మార్కులు సంపాదించిన విద్యార్థికి ₹10,116/లు, అలాగే స్కూల్ టాపర్ కు రూ 5116/లు నగదు బహుమతి ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు.
- ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదవాలని ఉద్బోధించారు. తన కుమారుడు డాక్టర్ నర్రా చైతన్య జ్ఞాపకార్థం తొలి ప్రా ధాన్యత విద్యకు . తర్వాతే ప్రాధాన్యత వైద్యానికి ఇస్తున్నట్లు తెలిపారు.
- కాగా నర్రా కేశన్న తన సొంత డబ్బులు వెచ్చించి ఎందరికో విద్యాబుద్ధులు నేర్పించారు. అలాగే వైద్యానికి సమ ప్రాధాన్యత ఇచ్చి రాఘవేంద్ర చారిటబుల్



ట్రస్ట్ పేరిట ఉచిత అంబులెన్స్, శవపేటికలు సమకూర్తున్న సంగతులు తెలిసిందే. నర్రా కేశన్నకు ప్రజల్లో మనసున్న మారాజుగా ముద్ర పడింది. విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని ఉత్తమ బహుమతులు అందు కోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది నర్రా కేశన్న పిలుపునిచ్చారు.

## రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ( ఆర్ ఇ ఎఫ్ ) రాష్ట్ర కన్వీనర్ గా ఆర్. నారాయణ నాయక్ నియామకం

అనంతపురం, జనవరి 27 (అనంతప్రభ)
రాష్ట్రంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ను బలోపేతం చేయడానికి, ఉద్యోగుల సమస్య లు పరిస్కారము కోసం, ఉద్యోగులకు ప్రభుత్వ పరంగా దక్కవలసిన హక్కుల సాధన కొరకు, ఉన్నత ఉద్యోగాలలోను, జిల్లా అధికారుల నియామకాలలో రిజర్వేషన్ వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించేందుకు ఒక బలమైన వేదిక అవసరం ఉంది.

ఇలాంటి తరుణంలో రాష్ట్రంలో ఉన్న బిసి, ఎస్సి , ఎస్టి , మైనార్టీ ఉద్యోగుల ను ఒక తాటిమీదకు తీసుకొని వచ్చే కార్యక్రమంలో భాగంగానే రాష్ట్ర హడహాక్ కమీటీ ని ఆర్పీఎస్ మరియు ఆర్ ఇ ఎఫ్ వ్యస్థాపకులు డా. పోతుల నాగరాజు గారు ప్రకటించడము జరిగింది.

రాష్ట్ర కన్వీనర్ గా, ఆర్. నారాయణ నాయక్.

కో కన్వీనర్ లుగా :-ఎం. చిట్టయ్య, వైజాగ్, టి. హరి కృష్ణ, విజయవాడ, డి. అంజి నేయులు, కడప, ఎం. లక్ష్మణ్, కర్నూల్, డా.జి. సతీష్ కుమార్, అనంతపురం, యమ్.శ్రీరాములు, అనంతపురం,పామన్న యాదవ్, నంద్యాల, రాజశేఖర్, మర్రి స్వామి, అనంతపురం, చింతన్న, ఎస్. కే. యు లను సమావేశం లో ఏక గ్రీవంగా నియమించడము జరిగింది.

ఈ సమావేశంలో రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ముఖ్య నేతలు, రిజర్వేషన్ ఎంప్లాయిస్



ఫెడరేషన్ ముఖ్య నేతలు పాల్గున్నారు. భవిష్యత్తు ప్రణాళిక కోసం, ప్రతి జిల్లా లో రిజర్వేషన్ ఉద్యోగుల కమిటీ ల ఏర్పాటు కోసం వీరు కృషి చేయడం జరుగుతుంది. ఎన్ని కయిన కమీటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## భారత రాజ్యాంగం రూపకల్పనలో అంబేద్కర్ అపార కృషి :-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు

ధర్మవరం, జనవరి 27 (అనంతప్రభ)
సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం భాగంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ధర్మవరం పట్టణంలోని 5వ వార్డులో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, “డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్ఫూర్తి భారత రాజ్యాంగం రూపకల్పనలో మాత్రమే కాకుండా సమాజంలో సమానత్వం నెలకొల్పడంలో కీలకమైన పాత్ర పోషించారు. ఆయన సత్యం, న్యాయం, సమానత్వం పట్ల చూపించిన కట్టుబాటు, భారత రాజ్యాంగంలో ప్రతిపాదించిన అవకాశ సమానత్వం వంటి సిద్ధాంతాలు ప్రతీ భారతీయుని జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. ఇది ఆయన అనితరసాధ్యమైన కృషి”, అలాగే ఆయన అవలంబించిన సిద్ధాంతాలు భారతదేశంలో సమాజంలో సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్య విలువల ప్రబల దృష్టిని



నిర్దేశించాయి. ఆయన చేసే కృషి దేశానికి మహత్తరమైన మార్గదర్శకంగా నిలుస్తుంది” అన్నారు.
ఈ కార్యక్రమంలో 5వ వార్డు బీజేపీ నాయకులు, పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు, శ్యామ్ రావు,జింకా రామాంజినేయులు, వడిత్య సోమ్లా నాయక్, భాస్కర్ రెడ్డి, వేణుగోపాల్,గోవిందు కుమార్,చెన్న నారాయణమ్మ, బాను, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పేరు లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న పశువుల రైతులు

కూడేరు , జనవరి 27 (అనంతప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో సోమవారం రోజున పశుసంవర్ధక శాఖ అధికారులు స్థానిక సర్పంచ్ ఓబులేసు, మరియు తెదేపా నాయకులు తో కలిసి పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ ఎస్ ఏ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశు ఆరోగ్య శిబిరాలను జనవరి 20వ తేదీ నుండి 31 వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించబడతాయని ఆమె అన్నారు. పశు ఆరోగ్య శిబిరంలో స్థానిక రైతులు పెద్ద ఎత్తున పాల్గొని పశువులకు ఉచిత ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. అందులో పశువుల సాదరన చికిత్సలు,దూడలకు నట్టల నివారణ మందులు, చూడి పరీక్ష నిర్ధారణ,కృత్రిమ గర్భధారణ, లాంటి ఆరోగ్య




అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఓబులేసు , ఎల్ ఎస్ ఎ భాగ్యలక్ష్మి, పశువైద్య సిబ్బంది ఏ హెచ్ ఏ లు భవాని, యశోద, దామోదర్, రామంజి, రఘువర్ధన్ పశు వైద్య సిబ్బంది, స్థానిక తెదేపా నాయకులు, పశువుల రైతులు పాల్గొని ఉచిత ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

## శ్రీ పెద్దమ్మ , ముత్యాలమ్మ అమ్మవారికి వారికి పట్టు వస్త్రాలను సమర్పించిన ఎండోమెంట్ ఈవో

ఆత్మకూరు, జనవరి 27 (అనంతప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని పంపునూరు గ్రామంలో 28-1-2025 మంగళవారం రోజు జరుగునున్న శ్రీ పెద్దమ్మ ముత్యాలమ్మ అమ్మవారి దేవర ఉత్సవాల్లో భాగంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం,దేవదాయ ధర్మదాయ శాఖ ఎండోమెంట్ అధికారి బి.బాబు వారు శ్రీ పెద్దమ్మ దేవి మరియు శ్రీ ముత్యాలమ్మ దేవి అమ్మవార్లకు పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం తరుపున ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. బాబు సాంప్రదాయ పద్ధతిలో మంగళవాయిద్యాలతో అమ్మవార్లకు



పట్టువస్త్రాలు సమర్పించడమైనది, ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, మరియు గ్రామ-స్థులు పాల్గొన్నారు.

## ఎస్సై.పదోన్నతి పొందిన నాగేష్.శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన తోట ఓబులేసు మోహన్



శింగనమల, జనవరి 27 (అనంతప్రభ)
అనంతపురం వాస్తవ్యులు పోలీసు నాగేష్ ఉద్యోగాన్ని దైవంగా భావించి విధులను సక్రమంగా నిర్వహిస్తూ,ఉన్నతాధికారుల ప్రశంసలు పొంది,ఎన్నో రకాల సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందిన మా ఆత్మీయ సోదరులు పోలిస్ నాగేష్ ఎస్సై పదోన్నతి పొందిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ శింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు . ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మద్దిలేటి రెడ్డి,యువనయకులు తోట రామ మోహన్ లు పాల్గొన్నారు.

## బాలకృష్ణ కు పద్మభూషణ్ అవార్డు హర్షనీయం మాసూలు చంద్రమోహన్



శింగనమల, జనవరి 27 (అనంతప్రభ)
నటుడు నందమూరి బాలకృష్ణ కు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించడం హర్షణీయమని, రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు,పలు రంగాల్లో విశేషమైన సేవలు అందించిన బాలకృష్ణ కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుల ప్రకటించడం సంతోషకరమని బాలకృష్ణ 50 సంవత్సరాలుగా హీరోగా ప్రజాప్రతినిధిగా తనదైన ముద్ర వేశారని అదేవిధంగా 20 సంవత్సరాలుగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ గా సేవలు అందిస్తున్నారని వేలాదిమందికి క్యాన్సర్ నుంచి విముక్తి కల్పించారని, బాలకృష్ణ తండ్రి ఎన్టీఆర్ తగ్గ తనయుడిగా నిరూపించుకుని వరుస విజయాలతో రాణిస్తూ అటు రాజకీయాల్లోనూ సేవ రంగంలోనూ విశేష సేవలు అందిస్తున్న బాలకృష్ణ ధన్యవాదాలు అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉద్యమనేత మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ పురస్కారాలు దక్కడం హర్షనీయమని మాసూలుచంద్రమోహన్ తెలియజేశారు




## మండల వ్యాప్తంగా రేషన్ కార్డులు మంజూరు చేయాలని తహశీల్దారు కు వినతి పత్రాన్ని అందజేసిన సిపిఐ



ఆత్మకూరు, జనవరి 27 (అనంతప్రభ)
ఆత్మకూరు మండల వ్యాప్తంగా రేషన్ కార్డు లేని, రేషన్ కార్డు పొందలేని వారు ఎంతోమంది ఉన్నారని రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తూ ఉన్నారని త్వరలోనే పేదలకు రేషన్ కార్డ్ అందించారని సిపిఐ పార్టీ నాయకులు సోమవారం రోజున మండలం తహశీల్దారు లక్ష్మ నాయక్ కు వినత పత్రము అందజేశారు.
రేషన్ కార్డు వస్తే వెంటనే ప్రభుత్వం పథకాలు దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు అందరూ ఎదురుచూస్తున్నారని ఎంతోమంది ఇల్లు లేని నిరుపేదలు బాడీగి ఇండ్లలో ఉంటూ అద్దెలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నారని ప్రభుత్వం పథకాలు పొందాలంటే రేషన్ కార్డు కావాలని డిమాండ్ చేస్తున్నారుని సిపిఐ తెలియజేసింది. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ రేషన్ కార్డు లేని వారు ప్రభుత్వం నుంచి రేషన్ కార్డ్ మంజూరుకు ఆదేశాలు వచ్చిన వెంటనే ప్రజలకు తెలియజేస్తామని అప్పుడు ఆన్లైన్ చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తాసిల్దార్ లక్ష్మీ నాయక్ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ లక్ష్మీ నాయక్, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీదేవి, సిపిఐ ఆత్మకూరు మండల కార్యదర్శి సనప నీలపాల రామకృష్ణ రైతు సంఘం మండల కార్యదర్శి బి రామాంజనేయులు

## జనం కోసం మన జన ప్రగతి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలి




ఉరవకొండ , జనవరి 27 (అనంతప్రభ)
ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రిక పనిచేస్తోంది. జనం కోసం పనిచేస్తున్న జన ప్రగతిని అభినందనలతో సీఐ మహానంది ముంచేత్తారు.
అర్బన్ పోలీస్ స్టేషన్లో సర్కిల్ అధికారి మహానంది చేతుల మీదుగా మన జన ప్రగతి క్యాలెండర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ అధికారి మహానంది మాట్లాడుతూ పత్రికలు పాత్రికేయులు విలువలు పాటించాలన్నారు. ఏకపక్ష వార్తలు రాయకూడదన్నారు. ముఖ్యంగా అధికారులకు సంబంధించిన వ్యతిరేక వార్తలు రాసేటప్పుడు సంబంధిత అధికారి వివరణతో కూడిన వార్తలు రాయటం ఎంతో మంచిదన్నారు. మన జన ప్రగతి అక్షరమే ఆయుధంగా పనిచేస్తుందన్నారు. ప్రజల పక్షాన వకాల్తపుచ్చుకొని వారి సమస్యలను పరిష్కరించేంతవరకు వరుస కథనాలు రాయటం సమస్యకు పరిష్కార మార్గం చూపటం చేస్తున్న పత్రికా ఇది అని అభివర్ణించారు.
ఏకపక్ష వార్తలు కూడదన్నారు,బాధితుల బాధ్యుల ఇరుపక్షాలను సంప్రదించి వార్తలు సేకరించాలన్నారు
పరిశోధనాత్మక కథనాలు, అవినీతి అక్రమాలను వెలుగులోకి తేవటం ప్రతి జర్నలిస్టు ముఖ్యకర్తవ్యమన్నారు. పత్రికను అడ్డుపెట్టుకొని ఎట్టి పరిస్థితుల్లో అక్రమాలకు పాల్పడవద్దన్నారు. విలువలతో కూడిన జర్నలిజాన్ని, వాస్తవాలను నిర్భయంగా చాటి చెప్పే సత్తా కలిగిన పత్రిక మన జన ప్రగతి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గదర్శి దిక్సూచి కావాలని సిఐ మహానంది పిలుపునిచ్చారు
ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మాలపాటి శ్రీనివాసులు, ఐసా నియోజకవర్గ కన్వీనర్ కురువ భీమేష్, కురువ సంఘం యువ నాయకుడు పాల లక్ష్మీనారాయణ, ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ నాయకుడు ఆ రుణ్ రషీద్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకుల పంపిణీలో ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు..



పామిడి, జనవరి 27 (అనంతప్రభ)
పామిడి పట్టణము లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రేషన్ డీలర్ల సమావేశంలో తాసిల్దారు శ్రీధర్ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం చౌక డిపోలకు కేటాయించినటువంటి నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని, కొలతలలో ఎలాంటి అవకతవకలు ఉండకూడదని, నిత్యావసర సరుకులు రేషన్ కార్డ్ కలిగినటువంటి ప్రతి ఒక్క నిరుపేదకి అందాలని, ఎలాంటి విషయంలో ఫిర్యాదులు రాకుండా ఉండాలని ఫిర్యాదులు వస్తే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పామిడి తహసిల్దార్ శ్రీధర్ మూర్తి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పామిడి తహసిల్దార్ శ్రీధర్ మూర్తి మరియు రేషన్ డీలర్లు పాల్గొనడం జరిగింది..

## యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో గుత్తిలో మిన్నంటిన సంబరాలు



గుత్తి, జనవరి 27 (అనంతప్రభ)
ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ప్రారంభించి నేటికీ సరిగ్గా రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం గుత్తి పట్టణంలో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కూటమి శ్రేణుల తో కలిసి కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పరిపాలన చూసి విసిగిపోయిన ప్రజలకు మీ అన్న గా, తమ్ముడు గా నేనున్నాను అంటూ యువ గళం పాదయాత్ర తో జోష్ తీసుకొచ్చారన్నారు. నారా లోకేష్ పాదయాత్ర ద్వారా ప్రజల కష్ట నష్టాలను తెలుసుకుని అధికారం వచ్చాక కచ్చితంగా అన్ని రకాలుగా

## విజేతలకు బహుమతులు అందజేత




చిప్పగిరి, జనవరి 27 (అనంతప్రభ)
కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ టిడిపి నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు వి. శివలింగప్ప మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు దేశభక్తిని కూడా అలవర్చుకోవాలన్నారు. అలాగే వివిధ క్రీడల్లో కూడా రాణించాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే కార్యక్రమానికి హాజరైన విద్యార్థినీ, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గుంటి చంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగేశ్వర స్వామి సోమ ప్రదోషకాల పూజలు..



పామిడి, జనవరి 27 (అనంతప్రభ)
పామిడి పట్టణంలోని పురాతన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ భోగేశ్వర స్వామి సోమ ప్రాదోషకాల పూజలు ఘనంగా చేపట్టారు. పుష్య మాస మాసశివరాత్రి, సోమవారం ను పురస్కరించుకొని విశేష పూజలు చేశారు. వందలాది మంది భక్తుల నడుమ స్వామివారికి పంచామృతాలు, సుగంధ ద్రావ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం శివ, పార్వతి, నంది లకు అష్టోత్తరపూజలు చేశారు. స్వామి అమ్మవార్ల ప్రాకరోత్సవం చేశారు. తీర్థ ప్రసాదాలు అందించారు. అల్పాహారం భక్తులకు పంచారు.







## వారానికోసారి బాడీ మసాజ్ చేయించుకుంటే ఈ సమస్యలన్నీ మాయం

మనదేశంలో బాడీ మసాజ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటికి వెళ్లే వారి సంఖ్య తక్కువే. కేవలం ధనవంతులు మాత్రమే బాడీ మసాజ్ సెంటర్లకు వెళుతూ ఉంటారు. బాడీ మసాజ్ అంత అవసరం లేదని అనుకుంటూ ఉంటారు చాలామంది. నిజానికి బాడీ మసాజ్ మన శరీరానికి చాలా అవసరం. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను కట్టడి చేస్తుంది. వారానికి ఒక్కసారి బాడీ మసాజ్ చేయించుకున్నా చాలు, ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.



%ఒత్తిడి
మసాజ్ చేయడం వల్ల శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. ఈ కార్టిసోల్ హార్మోన్ వల్లే ఒత్తిడి అధికంగా అనిపిస్తుంది. మనకి ఏదైనా ఒత్తిడిగా అనిపించింది అంటే శరీరంలో కార్టిసోల్ హార్మోన్ ఉత్పత్తి అవుతోందని అర్థం. ఈ హార్మోన్స్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో ఉంచవచ్చు. ఫలితంగా మనసు శరీరం, రిలాక్స్ గా ఉంటాయి.

కండరాల నొప్పి
బాడీ మసాజ్ చేయడం వల్ల శరీరం మొత్తం రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. శరీరానికి ఆనందాన్,ని ప్రశాంతతను అందించే ఎండార్ఫిన్ హార్మోను విడుదల చేయడానికి బాడీ మసాజ్ సహకరిస్తుంది. దీనివల్ల కండరాల ఒత్తిడి, నొప్పి తగ్గుతాయి. ఇది శారీరక ఆరోగ్యానికి మంచిది.

నిద్ర కోసం
నిద్రపోయే ముందు మసాజ్ చేయించుకుంటే ఎంతో ప్రశాంతంగా నిద్ర పడుతుంది. బాడీ మసాజ్ చేయించుకున్న వారికి నిద్ర నాణ్యత ఎక్కువ. శరీరం, మనసు రెండూ ప్రశాంతంగా ఉంటాయి. కనుక నిద్ర కూడా సంపూర్ణంగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి లాంటివి ఉండవు.

రోగనిరోధక శక్తికి
బాడీ మసాజ్ చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇవి ఒత్తిడి హార్మోన్ ను తగ్గించడమే కాదు తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. తెల్ల రక్త కణాల సంఖ్య పెరగడం వల్ల మన రోగనిరోధక వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుంది. తక్కువ అనారోగ్యాలకి గురవుతారు. అందుకే వారానికి ఒకసారైనా కచ్చితంగా మసాజ్ చేయించుకోవాలి.

అలసట తగ్గి...
బాడీ మసాజ్‌లు వారానికి రెండు లేదా మూడుసార్లు చేయించుకుంటే మానసికంగా అలసట తగ్గుతుంది. మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. దీనివల్ల ఆలోచనల్లో, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. ఉత్పాదకత, సృజనాత్మకత లాంటివి పెరుగుతాయి.

ఆపరేషన్ చేయించుకున్నాక శరీరం మొత్తం మళ్లీ సవ్యంగా రక్తప్రసరణ చేయడానికి బాడీ మసాజ్ ఉపయోగపడుతుంది. గాయాల వల్ల కలిగే నొప్పి నుంచి ఈ మసాజ్ ఉపశమనం లభిస్తుంది.

## డ్రైఫ్రూట్స్ చిక్కీ ఇంట్లోనే ఇలా చక్కగా చేసేయండి

**కావాల్సిన పదార్థాలు, బాదం పప్పులు - పదిహేను**
**జీడిపప్పులు - పది, పిస్తా పప్పులు - పది**
**గుమ్మడి గింజలు - మూడు స్పూన్లు, ఎండు నల్ల ద్రాక్షలు - పది**
**నువ్వులు - నాలుగు స్పూన్లు, బెల్లం తురుము - ఒక కప్పు**
**నీళ్లు - సరిపడా, నెయ్యి - ఒక చెంచా**

కావాల్సిన పదార్థాలు
1. బాదం పప్పులు, జీడిపప్పులు, పిస్తాలు, ఎండు నల్లద్రాక్షలు సన్నగా తరుక్కోవాలి.
2. స్టవ్ మీద కళాయి పెట్టి డ్రై ఫ్రూట్స్‌ని వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి.
3. ఇప్పుడు అదే కళాయిలో ఒక చెంచా నెయ్యి వేయాలి. అందులో ఒక కప్పు బెల్లం, కాస్త నీరు వేసి బాగా కలుపుకోవాలి.
4. బెల్లం పాకం వచ్చేలా తయారయ్యాక అందులో ముందుగా వేయించిపెట్టుకున్న నట్స్ తో పాటూ, వేయించిన నువ్వులు, గుమ్మడి గింజలు కూడా వేసి బాగా కలపాలి.
5. ఒక పళ్లానికి అడుగున నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోయాలి.
6. కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు ముక్కలుగా చాకుతో కోసి, ఎండాక ముక్కలు తీసి ఒక డబ్బాలోదాచుకోవాలి. అంతే పోషకాల చిక్కీ రెడీ అయినట్టే.

చలికాలంలో డ్రైఫ్రూట్స్ తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ కాలంలోనే రోగనిరోధక శక్తి తగ్గుతుంది. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఆ శక్తి పెరుగుతుంది. ఈ సీజన్లో వచ్చే ఎన్నో అనారోగ్యాలకు ఇవి చెక్ పెడతాయి. ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ అధికంగా ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణను, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. వీటిలో ఫ్లేవనాయిడ్స్, యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. ఫ్రీరాడికల్స్ తో పోరడతాయి.